# <u>62nd Vardhanti of Dr.B.R Ambedkar</u>

06.12.2017

డా.బి.ఆర్.అంబేద్కర్ 62వ వర్ధంతిని పురస్కరించుకుని ద్రావిడ విశ్వవిద్యాలయంలో జానపద విజ్ఞాన శాఖ భవనంలో సభ ఏర్పాటు చేసి అంబేద్కర్ గారికి ఘన నివాళులర్పించారు.

ఈ సభకు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు **ఆచార్య ఇ.సత్యనారాయణ** గారు అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ.... విద్యార్థులు అందరూ అంబేద్కర్ గారు స్వాతంత్ర్య భారతదేశానికి చేసిన సేవలను తెలుసుకోవాలని కోరుతూ భావిభారత పౌరులకు మార్గదర్శకం అంబేద్కర్ అని కొనియాడారు. మంచి చెప్పేవారు, మంచి పని చేసేవారు అందరూ మహానుభావులు అలాంటి వారిలో భారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించిన డా.బి.ఆర్.అంబేద్కర్ గురించి సభలు, సమావేశాలు జరిగినపుడు కులమత భేధాలు లేకుండా అందరూ పాల్గొని వారి గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఈనాటి యువతకు ఎంతైనా అవసరమన్నారు.

ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన రిటైర్డ్ ప్రిన్సిపల్ **వై.ఎస్.నాగేశ్వరరావు** గారు మాట్లాడుతూ.... శ్రమ విభజనలో భాగంగా కులవృత్తులు ఏర్పడ్డాయని, వాటికి అనుగుణంగా కులాలు ఏర్పడ్డాయని, ఈ కులాలు ఏర్పడటానికి మానవీయంగా శ్రమ దోపిడీలో భాగమని, శ్రమకు ఆర్థిక కొలమానం భూస్వామి, యజమానుల దయాదాక్షిణాలపై ఆధారపడి ఉంటుందన్నారు. అంబేద్కర్, జ్యోతిరావు బాపూలేల భావాలు ఒక్కటేనని వీటిని విడదీసి చూస్తే దళిత బహుజనులకు విముక్తి కలగదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ రోజుల్లో క్యాపిటల్ అంటే భూమి అనే అర్థాన్ని తీసుకుంటున్నారని, ఈ భావనతోనే భూ ఆక్రమణల్లో భాగంగా సెజ్‌ల ద్వారా సాగులో ఉన్న భూములను దోచేస్తున్నారని, సామాన్య మానవుడి జీవనానికి వీలులేకుండా భూమిని దోచేస్తున్నారని చెబుతూ, గిరిజనులకు జీవనాధారంగా ఉన్న అడవులను కబ్జా చేస్తూ, వారిని అడవుల నుండి దూరం చేస్తే అడవులనే నమ్ముకున్న గిరిజనులు ఎక్కడికి వెళ్ళాలి, వారి జీవనాధారం ఏమిటి అన్నది ప్రశ్నార్థకంగా మిగులుతోందని, ఈ విషయాన్ని పరిశోధకులు గమనించాలని, ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలని కోరారు.

డీన్ అకడమిక్ అఫైర్స్ **ఆచార్య పెంచలయ్య** మాట్లాడుతూ... అంబేద్కర్ భావాలను, జీవన శైలిని తెలుపుతూ భారత రాజ్యాంగాన్ని రాయడంలో ప్రధాన పాత్ర పోషించిన, హరిజనుల అభివృద్ధికి తోడ్పడిన అంబేద్కర్ గారు చివరి రోజుల్లో గెలీలియో లాగా గదికే పరిమితమై అనుమానాస్పదంగా మరణించాడని తెలుపుతూ అంబేద్కర్ రెండవ భార్య అయిన కబీర్ అంబేద్కర్ గారి గురించి మనస్తత్వం గురించి ప్రవర్తన గురించి వివరించారు.

అనంతరం ప్రధానవక్తగా విచ్చేసిన వై.ఎస్.నాగేశ్వరరావును వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జానపద విజ్ఞాన శాఖాధ్యక్షులు డా.ఎమ్.ఎన్.వెంకటేష్, ఆచార్య పి.సుబ్బాచారి, ఆచార్య కరీముల్లా, డా.సుశీల, డా.శ్యామల, డా.శ్రీనివాస్, డా.ప్రసాద్ నాయక్, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






BP.Ed